

# జయప్రభ జాలిగీతాలు



నువ్వు
మరిచిపోతావని కాదుగానీ
సముద్రంలా వ్యాపించిన మైదానం
గుత్తులు గుత్తులుగా పూసిన తంగేడు
చిన్న చిన్న గులకరాళ్ళు
దూరంగా పోయే ఒకటే అరా ఎడ్ల బళ్ళూ
ఆవులని కాచుకునే గొల్ల కుర్రవాడు
వాడు నవ్వుతూ మనని చూసిన చూపు
సన్నటి ఎండా; చల్లటి గాలీ
ఇవన్నీ నువ్వు మరిచిపోతావని కాదుగానీ
నేనెప్పటికీ ఎప్పటికీ
మరిచిపోనని చెప్పాలని!!



# ఇది నేటి కథ

ఇది పదహారో ఇంటర్వ్యూ. ఇది కూడా నన్ను వరిస్తుందో లేదో! శ్రీ శ్రీ అన్నట్లు ముందు దగా వెనుక దగా! ఇంటర్వ్యూలో ఏ ప్రశ్నలు వేస్తాడో! వాడికేమిటి—వడ్డించిన విస్తరి వాడి జీవితం— ఏమైనా అడుగుతాడు.

రామారావుగారూ అన్న ప్యూన్ కేకతో ఆలోచనలకి ఫుల్‌స్టాప్ పెట్టి లోపలికి వెళ్ళాడు.

"మీరేనా రామారావు గారు?" ఇంటర్వ్యూలో మొదటి ప్రశ్న. (కాకపోతే నేనెందుకు వస్తాను) ఆ అవునండీ" నసిగాడు.

"మీ క్వాలిఫికేషన్లు అన్నీ బాగున్నాయి. అన్నట్టు మీరు రచనలు కూడా చేస్తారనుకుంటాను"

"అవునండీ. కవితలు, కథలు రాస్తూంటాను"

"మీ రచనలకి ఓ లక్ష్యం అంటూ ఏదన్నా ఉందాండీ"

"(ఏం చెప్తే ఏమంటాడో—నిజమే చెప్తా)"ఉందండీ. సమాజంలోని అన్యాయాల్ని, అక్రమాల్ని వెలుగులోకి తీసుకురావాలన్నదే నా ధ్యేయంసార్. సామాజిక స్పృహ నా ప్రధాన లక్ష్యం.

"అలాగా— మీ లక్ష్యం మంచిదే కానీ అదిక్కడ పనిచెయ్యదు రామారావుగారూ... మీకీ ఉద్యోగం తప్పనిసరా?"

"అదేమిటి సార్, అలా అంటారు— నాకీ ఉద్యోగం అవసరం సార్. ఇప్పటికి ఎన్నోసార్లు తిరిగి తిరిగి నిరాశా నిస్పృహల్లో ఉన్నాను సార్. మీరెలాగైనా ఈ ఉద్యోగం ఇచ్చి..." రామారావు చేతులు జోడిస్తూ అన్నాడు.

"ఇస్తామయ్యా... నీకే ఇస్తాం... అయితే ఓ అయిదువేలు నజరానా ఇచ్చుకోవాలి. అంతే"

"ఇది అన్యాయం సార్. అర్హతను బట్టి ఇవ్వాలి గానీ ఇలా డబ్బుకి ఉద్యోగాలను అమ్మడం అమానుషం సార్. ఈ వ్యవస్థ ఇలాగే కుళ్ళిపోతూంటే నాలాంటి వాడు ఏ నుయ్యో, గొయ్యో చూసుకోవాలి సార్. సమసమాజం వర్ధిల్లాలి, దోపిడీ వ్యవస్థ నశించాలి" అంటూ ఆవేశంతో కేకలేసుకుంటూ బయటకి వచ్చేశాడు రామారావు.

**ద్వాదశి శశికాంత్**

"నా పరీక్షలో నెగ్గాడు" అనుకొని రామారావుకే ఉద్యోగం ఇచ్చాడు మేనేజర్.

** ** **

ఉద్యోగంలో చేరిన సంవత్సరం తర్వాత...

"ఆ ఫైలు త్వరగా చూసిపెట్టండి సార్... మీ కడుపున పుడతాను" అంటున్న రిటైరైన ఉద్యోగిని గొంగళి పురుగులా చూసి

"కనీసం ఓ వెయ్యి పడెయ్యకుండా పనెలా అవుతుంది—తర్వాత రా" అని విసుక్కుంటున్నాడు రామారావు. ●

**గరం మసాలా**

## నగ్నపూజా బేడీ

ఇదివరలో షాకింగ్ స్టేట్‌మెంట్లతో తరచూ సంచలనం రేకెత్తించిన ప్రొతిమా బేడీ కబీర్ బేడీల కుమార్తె పూజా బేడీ ప్రస్తుతం హిందీ సినిమారంగంలో నంబర్‌వన్ అవడానికి ప్రయత్నిస్తోంది. అమెరికాలో స్కూలు చదువు పూర్తి చేసుకుని ఇండియాకి తిరిగి వచ్చిన పూజా ప్రస్తుతం తండ్రి కోరిక మీద గుర్రపుస్వారీ, భారతీయ నృత్యం నేర్చుకునే ప్రయత్నంలో వుంది. ఇక్కడి ఉచ్చారణకూడా అలవాటు చేసుకుంటోంది. నా శరీరాన్ని ప్రదర్శించడం నాకు మహా ఇష్టం. అందులోనూ పుర్రూతలూగించి చూపడం మరీ మరీ ఇష్టం అంటోంది పూజా. కనుక త్వరలోనే తన కోరిక తీరుతుందనడంలో ఆశ్చర్యం ఏమీ లేదనుకుంటాము.

ఎస్